17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామారాజు జిల్లా
బుధవారం,27 మార్చి 2024

ఆంధ్ర రాష్ట్రాన్ని డ్రగ్స్ ఆంధ్రాగా మార్చేసిన జగన్ రెడ్డి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అతని అనుచరులు డ్రగ్స్ ఆంధ్రగా మార్చేశారని కాకినాడ జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నేడు ఎక్కడ చూసినా గంజాయి, మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయని, యువత వీటి ప్రభావంతో డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారని ఆమె అన్నారు. తెదేపా హయాంలో రాష్ట్రానికి అనేక కంపెనీలను తీసుకొచ్చి పెట్టుబడుల్లో మొదటి స్థానంలో చంద్రబాబు ఉంచితే నేడు నియంత జగన్ రెడ్డి డ్రగ్స్ రవాణాలో మొదటి స్థానంలో రాష్ట్రాన్ని ఉంచారని ఆమె ధ్వజమెత్తారు. ఈనెల 16వ తేదీన కంటైనర్‌లో డ్రగ్స్ ను సిబిఐ అధికారులు పట్టుకోవడంతో ఒక్కసారిగా వైసిపి ప్రభుత్వ పెద్దలు ఉలిక్కిపడ్డారన్నారు. వెంటనే విజయసాయిరెడ్డి ప్రెస్‌మీట్‌లు పెట్టి ఆ అడ్రసుకు తమకు ఎలాంటి సంబంధం లేదని చెబుతూ వాటిని కూడా టిడిపిపై నెట్టే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. డ్రగ్స్ దిగుమతి అయ్యే కంపెనీలతో విజయసాయి రెడ్డికి వ్యాపార లావాదేవీలు ఉన్నాయని గతంలో ఆయన చేసిన ట్వీట్లు చెబుతాయని పావని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడింది సరిపోక నేడు డ్రగ్స్ రవాణా చేసి ప్రశ్నించే యువత గొంతు నొక్కాలని ప్రయత్నం చేస్తున్నాడని ఆమె విమర్శించారు. విశాఖను రాష్ట్ర రాజధాని చేస్తానని చేప్పి భూకబ్జాలకు, డ్రగ్స్ కు మాఫియా అడ్డాగా మార్చారని పావని పేర్కొన్నారు. ఇకనైనా ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలందరూ కలిసి తరిమి కొడతారని, రామరాజ్యం లాంటి తెలుగుదేశం ప్రభుత్వాన్ని త్వరలో చూస్తారని పావని పేర్కొన్నారు.

ఓటర్లను ప్రలోభపెట్టే తాయిలాల పంపిణీని అధికారులు అరికట్టాలి

- కలెక్టర్ హిమన్స్ శుక్లా

అమలాపురం, మేజర్ న్యూస్ : ఓటర్లను ప్రలోభ పెట్టే మద్యం, నగదు, బహుమతులు వంటి ఎన్నికల తాయిలాల పంపిణీని అధికారులు అరికట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సీజర్ మేనేజ్‌మెంట్ విధానంపై ఎన్నికల నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టి నగదు, మద్యం, బహుమతులు, మాదకద్రవ్యాల సరఫరాను అరికట్టడానికి నోడల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. ముఖ్యంగా జిల్లా సరిహద్దులు, చెక్‌పోస్ట్ ల వద్ద ముమ్మర తనిఖీలు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వే లెన్స్ టీముల తనిఖీలు మరింతగా పటిష్టపర్చి నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా రాజకీయ పార్టీలు, లేదా అభ్యర్థులు ఇంటింటా ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న సందర్భంలో మద్యం విక్రయాలు 30 శాతం పెరిగి తే సంబంధిత దుకాణాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుండి విక్రయాలు పెరిగిన దుకాణాలను గుర్తించి నిబంధనల మేరకు తగు చర్యలు గైకొని వాటిపై విచారణ చేయాలన్నారు. నిబంధనల మేరకు విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశాలపై నిఘా ఉంచాలన్నారు. అక్రమ మద్యం, గంజాయి, డబ్బులు తరలింపు రవాణా అంశాలపై పక్కాగా దృష్టి సారించాలన్నారు. ఎన్నికల సీజర్ మేనేజ్‌మెంట్ కమిటీ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

బృందాలకు అనుబంధంగా పనిచేస్తున్న అధికారులంతా మరింత చురుగ్గా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు, జిల్లాలో చెక్ పోస్టులు వద్ద సంబంధిత శాఖల అధికారుల పరిశీలన మరింత పెరగాలన్నారు. రైళ్లు, ఆర్టీసీ బస్సులలో తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలోని చెక్ పోస్టుల వద్ద నియమించిన ప్రత్యేక బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. అనుబంధ శాఖల నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే సీజర్ మేనేజ్‌మెంట్ విధానం అమలులో సత్ఫలితాలు ఉంటాయన్నారు. రాజకీయ పార్టీల ప్రచారాలు, సమావేశాలు, సభలు, ర్యాలీలపై వీడియో చిత్రీకరణ పక్కాగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థి తులపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు ఎన్నికల ప్రచారాలలో మద్యం, నగదు పూర్తి స్థాయిలో అరిక ట్టేలా చర్యలు తీసు కోవాలన్నారు. జిల్లా సరిహద్దులు, చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక బృందాలతో తనిఖీలు ముమ్మరం చేశాయన్నారు. పోలీస్ బలగాల పనితీరు, సీజ్‌చేసినఅంశాలపై ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. కోడ్ ఉల్లంఘనపై దృష్టి పెట్టి కేసులు నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలను తప్పనిసరిగా ఆచరింప జేయాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు, ఎంసీసీ బృందాలు,. ఇతర ఎన్నికల సిబ్బంది పూర్తి సమన్వయంతో విధులు బాధ్యతలు చేపట్టి ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా సజావుగా ఎన్నికల నిర్వహణకు పరస్పరం సమన్వయంతో మరింత క్రియాశీలంగా వ్యవహరించాలనిసూచించారు.క్షేత్రస్థాయిలోకోడ్ ఉల్లంఘన ఘటనలకు స్థానిక అధికారులే బాధ్యత వహించాల్సి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల బృందాలు సంబంధిత రిటర్నింగ్ అధికారుల కిందనే పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఇంటింటి ప్రచారానికి కూడా అనుమతి ఉండాలని స్పష్టం చేశారు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలి

రంపచోడవరం,మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో పదో తరగతి పరీక్షలు రాసే బాల బాలికలకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా చూడాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే సూచించారు. రంపచోడవరంలో ప్రభుత్వ హైస్కూల్,గిరిజన సంక్షేమశాఖ బాలికల హైస్కూల్లో పదో తరగతి పరీక్షా కేంద్రాలను ప్రాజెక్ట్ అధికారి మంగళవారం పరిశీలించడం జరిగింది.ఈసందర్భంగా పిఓ సూరజ్ గనోరే మాట్లాడుతూ పదోతరగతివిద్యార్థులుమంచి మార్కుల తో ఈ సంవత్సరం పాస్ కావాలని కోరారు. పదో తరగతి పరీక్షలు అయ్యేంతవరకువిద్యార్థులకుత్రాగునీరు,అదేవిధంగాపరీక్ష రూము ల్లో లైట్లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు, విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో పాసైతే రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివితే మంచి మార్కులతో పదోతరగతిపాస్ కావచ్చునన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వెంట ఏటిడబ్ల్యూఓ చాగంటి రామతులసి ఉన్నారు.

50 లీటర్ల నాటు సారా స్వాధీనం

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నాటు సారాను నిర్మూలించేందుకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎస్సై యస్. శ్రీనివాసు, వారి సిబ్బంది సహాయంతో వెలిచేరు యూజీ పాలెం గ్రామ శివారున అక్రమంగా రవాణా చేయుటకు సిద్ధంగా ఉంచిన 50 లీటర్ల నాటు సారాయిని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపినారు. యూజీ పాలెంకు చెందిన అయినం దుర్గారావు పరారీలో ఉండగా త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపినారు.

నగదు పరిమితి రూ.50 వేలు మాత్రమే

- అదనంగా ఉంటే ఆధారాలు తప్పనిసరి
- లేదంటే నగదు స్వాధీనం
- స్పష్టం చేసిన రిటర్నింగ్ అధికారి జే. వెంకటరావు
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

కాకినాడ, మేజర్ న్యూస్ : ఎన్నికల నేపథ్యంలో ఏ ఒక్కరూ రూ.50 వేలకు మించి నగదు కలిగి ఉండరాదని కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు స్పష్టం చేశారు. అంతకు మించిన సొమ్ము ఉంటే తగిన ఆధారాలు తప్పనిసరిగా చూపించాలన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. సమావేశంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని వివరించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ పరిమితికి మించిన నగదు కు తగిన ఆధారాలు చూపించకపోతే ఆ సొమ్మును స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని ఆయన కోరారు. అప్పుడే ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించే వీలుంటుంద అన్నారు. ఎన్నికల ప్రవర్తనాన్ని నియమావళిని ఉల్లంఘిస్తే తగిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్సిపి), తుమ్మల రమేష్ (టిడిపి), అప్పారావు (బీఎస్పీ), డిప్యూటీ తాసిల్దార్ సీతాపతిరావు, డీసీపీ హరిదాస్, ఏసిపి నాగశాస్త్రులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక పురోగతి కోసం మహిళా సంఘాలు పని చేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : మహిళల ఆర్థిక పురోగతి కోసం మహిళా సంఘాలు పని చేయాలని రాయవరపు సత్యభామ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. రాయవరపు సత్యభామ పేర్కొన్నారు. కాకినాడ తోట సుబ్బారావు నగర్‌లో రాయవరపు సత్యబామ చారిటబుల్ ట్రస్ట్, శివశక్తి మహిళా సంఘం, వుమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ పరిసర ప్రాంతాలలో గల మహిళలు అంత కలిసి హోలీని జరుపుకున్నారు. మహిళలు అంత ఒకరికి ఒకరు రంగులు రాసుకుని హోలీ శుభా కాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో బాగంగా హోలీ కేక్ ను డా. రాయవరపు సత్యభామ కట్ చేసి మహిళలకు తినిపించి హోలీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈసందర్భంగా డా. సత్యభామ మాట్లాడుతూ మహిళలు అంత ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మహిళా సంఘం నాయకురాలు రాజకుమారి, పద్మలు మాట్లాడుతూ మహిళలు అంత కలిసి హోలీ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలు అందరికి కృతజ్ఞతలు తెలియజేసి హ్యాండ్ బ్యాగులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ముంజులూరి అనంతలక్ష్మి, సుగుణా సింగ్, గంగాభవానీ, దుర్గాడ కుమారి, వంకా వరలక్ష్మీ, కామేశ్వరి, మజోజ్ఞ, పద్మ, అనుషా, మణి, లవణ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతే ప్రభుత్వ లక్ష్యం - ఎంపీ గీత

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : పిఠాపురం నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథం మంగళవారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మధ్యాహ్నం మూడు గంటల నుండి గొల్లప్రోలు మండలం ఏపీ మల్లవరం విజయనగరం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో ఎంపీ గీత వంగ శ్రీను కార్యకర్తలతో నాయకులతో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పల్లె అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేసి పల్లె గ్రామాలను తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు అమలుపరుస్తూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరాధిసి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదల కష్టాలు తీరాయి అన్నారు. ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరింది అన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. నాడు నేడు పథకం ద్వారా రాష్ట్రంలో జిల్లాలలో మండలాలలో గ్రామాలలో ప్రతి చోటా పాఠశాలల అభివృద్ధి చేసి విద్యార్థులకు తెలుగుతోపాటు హిందీ ఇంగ్లీష్ విద్యార్థులకు బోధిస్తూ ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉండే విధంగా ప్రణాళికలు అమలపరిచిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కాకినాడ ఎంపీ ఒంగా గీతా విశ్వనాథం ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ప్రజలకి చేసే అభివృద్ధి మంచి పనులు కొన్ని పార్టీల నేతలకు మింగుడు పడటం లేదన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం కుర్చీలో ప్రజల కూర్చోబెడతాయన్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులపై ప్రత్యర్థులు బురద జల్లుతున్నారని ఎంపీ గీత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట గొల్లప్రోలు జెడ్పిటిసి ఉలవకాయల నాగలావరాజు, గొల్లప్రోలు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు అరిగిల అచ్చయ్యమ్మ రామన్న దొర దంపతులు, దుర్గాడ ఎంపీటీసీ ఆకులు శ్రీను, చందుర్తి సర్పంచ్ పల్లి పాపా, ఉప సర్పంచ్ కోనేటి పెద్దకాపు, దుర్గాడ సర్పంచ్ పంపన సుబ్బలక్ష్మి సూర్యచంద్రరావు, వన్నెపూడి సర్పంచ్ కంద సుబ్రహ్మణ్యం, కొడవలి సర్పంచ్ బుర్ర రామచంద్రరావు, తాటిపర్తి సర్పంచ్ కట్ట బుల్లేశ్వరరావు, ఉప సర్పంచ్ దాసం వెంకటేష్, పలువురు ఎంపీటీసీలు నాయకులు, సర్పంచులు, వంగా గీత మిత్రమండలి సభ్యులు, పలువురు అభిమానులు, ప్రజలు వంగా గీతా ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శిశుగృహ సంరక్షణలో చిన్నారి

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సర్పవరం జంక్షన్ సమీపంలో గల బోటు క్లబ్ వద్ద ఈ నెల 13వ తేదీ బుధవారం 8 గం. సమయంలో తెల్లటి గుడ్డ లో చుట్టి ఒక మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లిపోగా, ఆ శిశువును స్థానికులు గుర్తించి వారు 108 కు కాల్ చేయడంతో సిబ్బంది వచ్చి జిజిహెచ్, ఎన్ఐసియు, కాకినాడకు తరలించడం జరిగినదని, అనంతరం ఐసిడిఎస్ సిబ్బందికి తెలియ చేయగా వారు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కాకినాడ వారి ఆదేశానుసారం సర్పవరం పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం జరిగినదని, బాబుకు 10 రోజుల చికిత్స అనంతరం జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కాకినాడ వారి సంరక్షణలో నడపబడుచున్న శిశుగృహ, అశోక్ నగర్, కాకినాడ నందు సంరక్షణార్థం ఉంచడం జరిగినదని జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ బాబు (మగ శిశువు) నకు సంబంధించిన తల్లిదండ్రులు గాని రక్తసంబంధికులు గాని 30 రోజులలో తగిన ఆధారాలతో దిగువ సంతకం దారులను సంప్రదించగలరు. తల్లిదండ్రులు లేదా రక్తసంబంధికులు ఎవరు రాని పక్షంలో ఈ బాబు (మగ శిశువు) ను చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుందని జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి తెలియజేశారు.

వేసవి తాగునీటికి సమగ్ర కార్యాచరణ

- కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా

కాకినాడ, మేజర్ న్యూస్ : వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలుచేయాలని, ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో వేసవి తాగునీటి సరఫరా ప్రణాళికపై కలెక్టర్ కృతికాశుక్లా.. గ్రామీణ నీటి సరఫరా, మునిసిపల్, పంచాయతీ, ఇరిగేషన్, వ్యవసాయం, పొల్యూషన్, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలోని మంచి నీటి చెరువులు, అందుబాటులో ఉన్న నీరు, రోజువారీ వినియోగం, భవిష్యత్ అవసరాలు, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎట్టిపరిస్థితుల్లోనూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. జిల్లాలో ప్రస్తుత అవసరాలకు ఇబ్బందిలేకుండా చూస్తూ కాంప్రెహెన్సివ్ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ (సీపీడబ్ల్యూఎస్), పైప్‌లైన్ వాటర్ సప్లయ్ (పీబ్ల్యూఎస్) పథకాలకు సంబంధించిన 22 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపేలా కార్యాచరణ అమలుచేయాలని.. ఈ ప్రక్రియ ఏప్రిల్ 10 నాటికి పూర్తిచేయాలని సూచించారు. కాలువల మూసివేతకు ముందు చెరువులను 100 శాతం నింపేందుకు ప్రత్యేకంగా నీటి కేటాయింపులు చేసే విషయంలో ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. మంచినీటి సరఫరా స్కీములకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. బోర్‌వెల్స్, బోర్ల మరమ్మత్తులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. వివిధ పరిశ్రమల వ్యర్థ పదార్థాలు కాలువల్లోకి విడుదల చేయకుండా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను అమలుచేయాలని..అరట్లకట్ట చెరువుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జెడ్‌పీ సీఈవో ఎ.శ్రీరామ చంద్రమూర్తి, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాసరావు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, డీపీవో కె భారతి సౌజన్య, ఏపీఈపీడీసీఎల్ ఈఈ ప్రసాద్, ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

ఎదుర్లంక ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి హరీష్

- ఆత్మీయంగా పలుకరించిన గ్రామస్తులు

అమలాపురం,మేజర్‌న్యూస్ : స్థానిక పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి హరీష్ బాలయోగి తన స్వగ్రామం ఎదుర్లంకలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన ఆయన టీడీపీ 6 గ్యారంటీల మేనిఫెస్టోను వివరించారు. పలువురు గ్రామస్తులు ఆయనను ఆప్యాయంగా పలుకరిస్తూ.. దివంగత నేత, లోక్‌సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగిని గుర్తు చేసుకున్నారు. తండ్రిని తలపిస్తున్నాడని ఆశీర్వదించారు. ఈ నేపథ్యంలో భావోద్వేగానికి గురైన ఆయన.. స్వగ్రామంలో ప్రజలు చూపించిన ప్రేమ వెలకట్టలేనిదని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి గడపలో నాన్నగారి జ్ఞాపకాలే కనిపిస్తున్నాయని భావోద్వేగానికి గురయ్యారు. దివంగతబాలయోగిహయాంలో టీడీపీకి కంచుకోటగా ఉన్న అమలాపురం పార్లమెంటులో తిరిగి సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీగా తనతో పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే బాలయోగి, తెలుగుదేశం పార్టీకి ప్రజలంతా ఇచ్చే గౌరవం, నివాళి అని వివరించారు.ఎదుర్లంకతోపాటుగోగులంక పంచాయతీ ల పరిధిలో గుజ్జుటలంక, రామాలయంపేట, ఆపాపి చెరువు, పాత ఇంజరం,పాపాయిచెరువు,లయన్‌పేట గ్రామాల్లో పర్యటించారు.

రెయిన్ బో చిల్డ్రన్స్ హోమ్ చిన్నారులతో ఘనంగా హోళీ పండుగ

కాకినాడ, మేజర్‌న్యూస్ : కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌లో ఘనంగా రెయిన్ బో చిల్డ్రన్స్ హోమ్ చిన్నారులతో హోళీ పండుగ జరుపుకోవడం జరిగిందని హోప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మి నాగేంద్ర పేర్కొన్నారు. చిన్నారుల్లో నైతిక ఉత్సాహాన్ని పెంపొందించే విధంగా రకరకాల ఆటపాటలతో అలరిస్తూ, బాణసంచా కాల్చి, ఆనందాల హోళీ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలని కోరుతూ, ఒకరికి ఒకరు రంగులు పూసుకోవడం జరిగిందని అన్నారు. చిన్నారులు చాలా ఉత్సాహంగా పాల్గొని రంగులుఅద్దుకుంటుప్రేమానురాగాలతో పరవశమైపోయారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మి నాగేంద్ర, రేవతి, హేమలత, దియాన్స్, షణ్ముఖ్, సాయి, చిన్న మాతరాజు, కౌశిక్, నాగేంద్ర కళ్యాణ్, నవ్య, ప్రసాద్, తేజ, సుభద్ర, గణేష్, స్వామి, రెయిన్ బో చిల్డ్రన్స్ హోమ్ చిన్నారులు పాల్గొన్నార

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం విశాఖపట్టణం పట్టణం సితమ్మధార కు చెందిన గుంటుబోలు ఉమ సాయి ప్రసాద్, రజినీ దంపతులు రూ.51 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి దర్శనం చేయించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

రైతుకు కష్టమాయే..-పంటకు రేటు లేదాయే...



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : రైతు కష్టాలు భూదేవి కెరుక ఇంట్లో కుటుంబ సభ్యులు అందరూ, మట్టిని(భూమిని)నమ్ముకొని కష్టపడతారు. అప్పులుతెచ్చి రెక్కలుముక్కలు చేసుసుని కష్టపడతారు. తీరా పంట చేతికొస్తే రేటులేక అప్పులు తీరక, నానాఅవస్థలు ఎదుర్కొంటారు.రైతుకు కష్టం వచ్చినా !నష్టంవచ్చినా ! భూమినే నమ్ముకొని జీవితాంతం పంట పండించి మన ఆకలితీర్చే రైతు ఎన్నో కష్టాలుఎదుర్కొని,మన కోసం ఇబ్బందులు పడుతున్న రైతు, కాయకష్టంచేసి ఆపంటను తీసుకొని పట్టణంలోని మార్కెట్ కు వెళ్ళితే రేటులేని పరిస్థితి,రైతుకు దళారులు చుక్కలు చూపిస్తున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నాం. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలుఎందుకు అశ్రద్ధచేస్తున్నాయనే ప్రశ్న ఉత్పన్నం మౌతుంది.ఎందుకు చట్టాలనుపగదబంధీగా అమలు చేయడంలో ఇబ్బందులు వస్తున్నాయి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈఏడాది తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతు, మళ్లీ అధిక రేటుకు మిరపనారు సేకరించి వ్యవసాయం చేస్తే గిట్టుబాటుధర లేక బిక్కుబిక్కుమంటూ దిక్కులు చూస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరుకుందాం...

వైసిపి పాలనలో ప్రజల ఆస్తులకు, ప్రజలకు రక్షణ లేదు

- వైసీపీ అరాచక అవినీతి పాలన అంతానికి తెలుగుదేశం కూటమి అభ్యర్థులను గెలిపించాలి - కొండబాబు

కాకినాడ,మేజర్న్యూస్ : వైసిపి ప్రభుత్వ అరాచక పాలనలో ప్రజల ఆస్తులకు, ప్రజలకురక్షణ లేకుండా పోయిందని, వైసీపీ అరాచక అవినీతి పాలన అంతానికితెలుగుదేశంకూటమి అభ్యర్థులను గెలిపించా లని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు కోరారు. కాకినాడ పట్టణంలోని స్థానిక 24వ డివిజన్ నందు టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వనమాడి కొండబాబు స్థానిక డివిజన్లో పర్యటించి గడపగడపలో సూపర్ ఫిక్స్ పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకే ఓటు వేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. స్థానిక ప్రజలు అడుగడుగున కొండబాబుకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ బలహీనవర్గాల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలు సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ సూపర్ ఫిక్స్ పథకాలను ప్రవేశపెట్టి పేద వర్గాలను ఆదుకోవడం జరుగుతుందని, జగన్ రెడ్డి అరాచక పాలన అంతానికి ప్రతి ఒక్కరు తమ ఓటును ఉపయోగించి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించి, వైసీపీ అరాచక పాలన అంతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, గత ఐదేళ్ల కాలంగా ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి అక్రమ సంపాదనే ధ్యేయంగా దోపిడీ పరిపాలన కోనసాగిస్తుందని, వైసిపి దోపిడీ పాలనతో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా కుదేలు అయ్యి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉందని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు పాలిక నాని,పెదపూడి కుమార్, మేడిశెట్టి చిన్ని, కండివిల్లి సుశీల,తడాల సత్యనారాయణ,పిడుగురాజేష్,కంటిపూడి సీతామహాలక్ష్మి, చింతా పేరాజు, కడియాల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, కంది కృప, పాలిక సూర్య, శ్రీనివాస్ చౌదరి, పెదపూడి ప్రసాద్, సాకా ప్రవీణ్, హరి, మార్గదర్శి వెంకటేశ్వరరావు, బండి నరేంద్ర, డబ్బీరు జగదాంబ, కొపనాతి నాగ కుమారి, కానూరు రాంబాబు, ఖాసీమ్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వేధింపులపై కేసు నమోదు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : భర్త, అత్తమామలు, ఆడపడుచులపై ఆత్రేయపురం ఎస్ఐ శ్రీనివాసు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం ఆత్రేయపురం గ్రామానికి చెందిన ఎలమర్తి లక్ష్మీ భవానికి 2022 సంవత్సరంలో పశ్చిమగోదావరి జిల్లా సూర్యారావుపాలెం గ్రామానికి చెందిన ఎలమర్తి వెంకట శివ ఫణీంద్ర సాయితో వివాహం జరిగినది. సంతానం కలగలేదు. వివాహ సమయంలో వరకట్నం కూడా ఇచ్చారు. ఆ తర్వాత భర్త ఫణీంద్ర సాయి చెడు వ్యసనాలకు బానిసై భార్యను అదనపు కట్నం కోసం వేధించడం, మానసికంగా శారీరకంగా హింసించడం చేసేవాడు. అత్తమామలు, ఆడపడుచు కూడా భర్తకి వత్తాసు పలికేవారు. భర్త, అత్తమామలు, ఆడపడుచు వేధింపులు భరించలేక మంగళవారం ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తెలుగుదేశం పార్టీలోకి పలువురు చేరిక

పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం జి.రాగంపేట గ్రామంలో జి.రాగంపేట టిడిపి గ్రామ అధ్యక్షులు జలదాని సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మంగళవారం పలువురు టిడిపిలో చేరారు వారిని పెద్దాపురం నియోజవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలుగుదేశం పార్టీ కండవాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ టిడిపి పార్టీలో ఎప్పుడు తలుపులు తెరిచే ఉంటాయని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చినరాజప్ప తెలిపారు ఈ కార్యక్రమంలో .పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజసూరిబాబు రాజు .టిడిపి పెద్దాపురం మండల అధ్యక్షుడు కొత్తం కోటి .దోసర్లపూడి ఏసుబాబు .మద్దిపూడి ఏసుబాబు. మద్దిపూడి బుల్లి రాజు. జాగారపు గంగారావు. గాడి బాబురావు .నానిపోయిన కళ్యాణ్ .సాంబత్తుల వెంకన్న. దేవల్ల వరప్రసాద్ .సిరిపారపు తాతారావు. కర్రీ నాగమల్లేశ్వరరావు. జనసేన బిజెపి నాయకులు .కొప్పుల వెలమ సామాజిక వర్గం .ఎస్సీ సామాజిక వర్గం తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల విధులలో వాలంటీర్లు పాల్గొనరాదు

-మున్సిపల్ కమిషనర్ కే.వీ.పద్మావతి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఎన్నికలకు సంబంధించి ఎటువంటి విధులలో వాలంటీర్లు పాల్గొనరాదని మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పెద్దాపురం పురపాలక సంఘం పరిధిలో 14 సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి వాలంటీర్లు ఎన్నికల విధులలో ఎక్కడ పాల్గొనకూడదని మునిసిప ల్ కమిషనర్ తెలిపారు. ఎవరైనా వాలంటీర్లు ఎన్నికల విధులలో పాల్గొంటే ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

శ్రీ సత్య దేవుని హుండీల ఆదాయం రూ.1,01,55,528/-

శంఖవరం, మేజర్ న్యూస్ : అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో మంగ ళవారం హుండీలు లెక్కింపు నిర్వహించగా శ్రీ సత్య దేవుని హుండీల ఆదాయం రూ.1,01,55,528 /- కోటి లక్షల యాభై ఐదు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయలు) యూఎస్ఏ డాలర్లు 41, సింగపూర్ డాలర్స్ 12 , సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ కువైట్ డిన్నర్ 1 , ఖతార్ రియల్స్ 2 , మలేషియా రంగిట్ 11, యూరో 5 , బంగారం 12 , గ్రాములు , వెండి 522 గ్రాములు లభ్యమయ్యాయని దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె రామచంద్ర మోహన్ , దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ , మరియు దేవస్థాన అధికారులు సిబ్బంది వ్రత పురోహి తులు, అర్చకులు , నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ లో కష్టపడి పనిచేసా.. గుర్తింపు లేదు

- జనసేన నాయకుడు పితాని

అమలాపురం, మేజర్ న్యూస్ : ముమ్మిడివరం నియోజ కవర్గం లో కష్టపడి పనిచేసానని అయి నా పార్టీలో గుర్తింపు లేదని జనసేన పార్టీ ఇంచార్జి పితాని బాలకృష్ణ అన్నారు. మంగ ళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలో శెట్టిబలిజ సామజికవర్గానికి కనీసం గుర్తింపు ఇవ్వలేదని, దీనిపై కార్యకర్తలు, నాయకులతో ఆలోచించే నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. పవన్ కళ్యాణ్ ను నమ్మి ఆ పార్టీని అంటిపెట్టుకొని ఉన్నానని, అయితే ఇంతవరకు తనకు స్పష్టమైన హామీ రాలేదని పితాని బాలకృష్ణ మీడియాకు తెలిపారు. వారం రోజుల తర్వాత తన నిర్ణయం ప్రకటిస్తానని అన్నారు. అయితే తాను పార్టీ మారబోతున్నారని వస్తున్న వార్తలపై స్పష్టత ఇవ్వలేదు.

జనసేనలో చేరిన రాళ్లపల్లి సుబ్రహ్మణ్య శర్మ

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణానికి చెందిన మరిడమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు రాళ్లపల్లి సుబ్రహ్మణ్య శర్మ పెద్దాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మల బాబు(రామస్వామి) సమక్షంలో జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు . ఆయనకు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి తుమ్మల రామస్వామి(బాబు) సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అరకు ఎంపీ అభ్యర్థిగా కొత్తపల్లి గీత

- హర్షం వ్యక్తం చేసిన ఎటపాక మండల బిజెపీ శ్రేణులు

ఎటపాక, మేజర్ న్యూస్ : అరకు పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థిగా బిజెపి అధిష్టానం మాజీ ఎంపీ కొత్తపల్లి గీతను ప్రకటించినందుకు ఎటపాక మండల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మోదుగు పెరమయ్య,కిసాన్ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొల్లా ప్రసాద్ లు మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల మహా కూటమి పొత్తులో భాగంగా అరకు పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారైన గీత గతంలో 2014 ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి సుమారు 92 వేల ఓట్లు మెజార్టీతో విజయం సాదించారు. 2018 సంవత్సరంలో జన జాగృతి పార్టీని ఏర్పాటు చేసి కొంతకాలం పార్టీని విజయవంతంగా నడిపించారు. ఆ తరువాత బీజేపీ పార్టీలో చేరి తాను స్థాపించిన పార్టీని 2019 సంవత్సరంలో బీజేపీ పార్టీ దేశ అభివృద్ధి కోసం ప్రవేశపెడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించి జన జాగృతి పార్టీని బీజేపీ అధినాయకుల సమక్షంలో బీజేపీలో విలీనం చేశారు. ఎంపీగా మరల పోటీ చేయనప్పటికి నిత్యం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పార్టీకి సేవలు అందిస్తూ అధిష్టానం దృష్టిలో మంచి పేరు కలిగి ఉన్నారు. అంతే కాకుండా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తుపానులు, ముఖ్యంగా విలీన మండలాల్లో వరదలు సంభవించి విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు నేనున్నానంటూ ఆపదలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని పార్టీల నేతలతో మంచి సంబంధాలను కలిగి ఉన్నారని, ఏజెన్సీలో అభివృద్ధి జరగాలంటే పేదల పక్షపాతి, సామాజిక, సమాజ, రాజకీయ అవగాహనతోపాటు సేవా దృక్పథం ఉన్న బీజేపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీతను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చింతా దుర్గారావు, ఓబీసీ మోర్చా జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి గంధం జయమ్మ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ములకలపల్లి రామకృష్ణ, మండల సోషల్ మీడియా కన్వీనర్ నలజాల శ్యాం ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి గుండెపూడి రమేష్, కిరణ్, అశోక్, ప్రశాంత్, రఘు, లక్ష్మణ్, అరుణ్, చిట్టెమ్మ, పుల్లమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సమసిన వివాదం...అధికారులదే నిర్ణయం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడలోని శివాలయంలో దాడి చేసిన వివాదం సమసినదని, ఇక నిర్ణయం అధికారుల చేతుల్లో ఉందని భంగపడ్డ అర్చకులు తెలిపారు. మంగళవారం కాకినాడ శివాలయంలో గాయాలైన అర్చకులు కొడమంచిలి కార్తీక శర్మ, పెద్దసోమయాజుల వెంకట సత్యసాయి, మద్దిరాల వెంకట విజయ్ కుమార్లు విలేకరులకు తెలిపారు. నిందితుడు సిరియాల చంద్రరావు దాడి చేశారని తమ శాఖాధికారులతో పాటు పోలీసులకు తాము ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ అధికారులు, పోలీసులు విచారణ చేశారని, ఇక తమ శాఖ అధికారులు ఏమి చెప్పిన శిరసావహిస్తామన్నారు. తమకు పెద్దల సమక్షంలో సిరియాల చంద్రరావు క్షమాపణ చెప్పారని అందుకు అనుగుణంగా లిఖితపూర్వక హామీ తీసుకున్నట్లు తెలిపారు. తమను రాజకీయ వివాదాల్లోకి లాగవద్దని వారు వేడుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణ, అర్చక, పురోహిత సంఘాలు తమకు మద్దతు ప్రకటించాయని సంతోషంగా ఉంది అన్నారు. దేవాదయశాఖ రాష్ట్ర సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్, ఆయా సంఘాల ప్రతినిధులు ద్రోణంరాజు రవికుమార్, ఆలయదర్శనీ లక్ష్మణరావు, డి.సాంబశివరావు, వడ్డాది గోపికృష్ణ, వెలువలపల్లి సూర్యప్రకాశ్రావు, ఇంద్ర పాలెందత్రాత్రేయ, సంపర శివాలయం చైర్మన్ హనుమంతరావు, మామిళ్ళపల్లి అయ్యప్ప తదితరులు మద్దతు ప్రకటించారని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

వాసిరెడ్డి ఏసుదాసుకి అభినందనల వెల్లువ

- రాష్ట్ర కమిటీలో కార్యదర్శిగా స్థానం కల్పించడం పట్ల హర్షం
- ఏడు నియోజకవర్గాల్లో టిడిపి జనసేన గెలిపిస్తానని వాసిరెడ్డి హామీ

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసుకి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర కమిటీలో కార్యదర్శిగా సముచితమైన స్థానం కల్పించడం పట్ల టిడిపి జోన్ 2 ఇంచార్జ్ విజయ్ కృష్ణ రంగారావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక రమణయ్యపేట వాసిరెడ్డి ఏసుదాసు నివాసంకి టిడిపి జనసేన బృందం విజయ్ కృష్ణ రంగారావు, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, సానా సతీష్ బాబు, గుణ్ణం చంద్రమౌళి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాకు సముచితమైన స్థానం కల్పించిన సందర్భంగా ఆయన ఆదేశాలతో నా దగ్గరికి వచ్చి అభినందనలు తెలిపినందుకు తప్పకుండా ఏడు నియోజకవర్గాల్లో టిడిపి, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపిస్తానని వాసిరెడ్డి ఏసుదాసు వారికి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో పెరిగిన అర్చకులపై దాడులు

కాకినాడ, మేజర్ న్యూస్ : అధికార వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో దేవాలయాల్లో ఉన్న అర్చకులపై దాడులు పెరిగాయని ఇది మంచి పరిణామం కాదని తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికారిక సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. మరికొన్ని నెలల్లో ఈ వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని నాయకులు పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ దేవాలయం వీధిలో ఉన్న శివాలయంలో ముగ్గురు అర్చకులపై వైసీపీ నేత దాడి చేసి దుర్భాషలాడి వారిని కొట్టడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో దాడులు జరుగుతున్నాయని బ్రాహ్మణ సాధికార సంఘం అధ్యక్షుడు కె.బుచ్చి రాంప్రసాద్ అన్నారు. వీరందరికీ త్వరలోనే బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. దేవాలయంలో దేవుని సేవలో ఉండే అర్చకులపై వైసిపి గుండాలు రాష్ట్రవ్యాప్తంగా దాడులు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇటువంటి సంఘటనలపై విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సాధికారిక సమితి నాయకులు ఈమని సూర్యనారాయణ, హొతా రవి, పిబి శ్రీనివాసరావు, కాలనాధభట్ల వెంకట రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి సైన్స్ పరీక్షకు 446 మంది హాజరు



రాజమౌమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాలలో మంగళవారం జరిగిన సైన్స్ పరీక్షకు 446 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్లు మండలవిద్యాశాఖ అధికారి సూరయ్య రెడ్డి తెలిపారు. 458మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా రాజమౌమ్మంగి జిల్లా పరిషత్, ఆశ్రమ హై స్కూల్ పరీక్ష కేంద్రాల నందు ఏడుగురు, జడ్డంగి, సింగంపల్లి ఆశ్రమ పాఠశాల పరీక్షా కేంద్రాల నందు ఐదుగురు విద్యార్థులు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు.

నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ల స్పోర్ట్స్ మీట్

పిఠాపురం, మేజర్ న్యూస్ : నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ నిర్వహిం చామని వాలంటీర్లు జయరాం, అనూష తెలిపారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు కాకినాడ వారి ఆధ్వర్యంలో పిఠాపురం స్థానిక ఏకేపీఎం పాఠశాల క్రీడా ప్రాంగణంలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో వాలీబాల్, రన్నింగ్ రేస్, కో – కో వంటి మొదలైన ఆటలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపల్ సాలీనా చేతులమీదుగా సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కేంద్ర యువ వాలంటీర్లు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

పెద్దాపురం రూరల్, మేజర్న్యూస్ : ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు పెద్దాపురం ఆర్డిఓ జె, సీతారామారావు,పెద్దాపురం డివిస్పీ కె .లతా కుమారి లు భారత ఎన్నికల కమిషన్ వారి షెడ్యూల్ ప్రకారం తుది ప్రచురణ మరియు తొలగింపు /చేర్పులు / సవరణాల గురించి మరియు 2024కి సాధారణ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధత లకు సంబందించిన అంశము ల పై చర్చించడం కొరకు ప్రతి మంగళవారం అన్నీ రాజకీయ పార్టీ ప్రతినిదులతో సమావేశం నిర్వహించులో భాగంగా, కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జె.సీతారామారావు తెలుపుతూ ఫార్మ్ 6, 456, ఫార్మ్ 7, 56, మరియు ఫార్మ్ 8,290 దరఖాస్తులు వచ్చినవి అని తెలియజేశారు. గత వారంలో వచ్చిన చేర్పులు/తొలగింపులు/దిద్దుబాట్లు ఫారమ్ 9, 10, 11, 11ఎ మరియు 11బి లకు సంబందించిన దరఖాస్తులు జాబితా మరియు క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల (ఫారమ్-6 లకు సంబందించిన క్లెయిమ్‌లు వెంటనే ఆన్‌లైన్ చేసి వాటి పై చర్య తీసుకోవాలని ఏఈఆర్వోమరియు సూపర్‌వైజర్‌లకు ఆదేశించారు మరియుతుది ప్రచురణ మరియు తొలగింపు /చేర్పులు / సవరణాల గురించి మరియు 2024కి సాధారణ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధత లకు సంబందించిన అంశము ల ప్రక్రియ మరియు ఎంసిసి నియమావళి మరియు తీసుకోవలసిన చర్యలను సంబందించి రాజకీయ పార్టీ ప్రతినిదులకు తెలిజేయటం జరిగినది.వారియొక్క సలహాలు సూచనలు తీసుకోవటం జరిగినది.

సూర్య
తూర్పుగోదావరి
బుధవారం
27 మార్చి 2024

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను ఢీకొన్న లారీ

అంబాజీపేట,మేజర్‌న్యూస్ : స్థానిక బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను మంగళవారం లారీ బలంగా ఢీ కొట్టి పక్కనే ఉన్న డ్రైనేజీలోకి ఒరిగిపోయింది. అంబాజీపేట నుండి ముక్కామల వైపు వెళుతున్న లారీ విద్యుత్ స్థంబంతో పాటు ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ వైర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పక్కనే ఉన్న బొంతు స్వామి ప్రహరీ గోడ పాక్షికంగా దెబ్బతింది. విద్యుత్ స్థంబాన్ని ఢీ కొట్టే సమయంలో విద్యుత్ సరఫరా ఉందని ఒక్కసారిగా వైర్లు తెగిపోవడంతో సరఫరా నిలిచిపోయిందని స్థానికులు తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఎవ్వరికి ఏ ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. లారీ డ్రైవర్ కు రెప్పపడటంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. శిథిలమైన విద్యుత్ ట్రాన్సుఫార్మరు, స్థంబాన్ని, వైర్లును విద్యుత్‌శాఖ అధికారులు తమ సిబ్బందితో పునరుద్ధరించారు.

ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన చిన్నయ్య దొర

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట భారతమాత సేవ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ చాంబర్ మాజీ అధ్యక్షులు గొరక పూడి చిన్నయ్య దొర మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో చేరారు. గోరకపూడి చిన్నయ్యదొర ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైయస్ఆర్సీపీలో చేరడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. రాష్ట్రంలో ఐదేళ్ల ముఖ్యమంత్రి జగన్ పాలన సంక్షేమ పాలన అందించారని ఆయన పాలన పట్ల ఆకర్షితునయి పార్టీలో చేరినట్లు చెప్పారు. పెద్దాపురం నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరు దొరబాబు విజయానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్ తన ఎంతో ఆప్యాయతగా పలకరించడం చాలా ఆనందంగా ఉందని చిన్నయ్య దొర విలేకరులకు తెలిపారు.

అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ ఉపవాసదీక్ష పాటిస్తున్న ముస్లింలు

-అబ్దుల్ కలాం స్కూల్ అధినేత సాదత్

వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ : పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ అవతరించిన మాసం రంజాన్‌అని రంజాన్ పండుగకు మరో పేరు."ఈద్ ఉల్ ఫిత్ర" అని, పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమైన మన జాతీయతకు, మనసంస్కృతీ వికాసానికి దోహదం చేస్తున్నాయని, ఏపండుగ అనేది ఏమతాన్నికి సంబంధించినదైన దాని వెనుక ఒక సందేశం దాగి ఉందని మానవాళికి హితాన్ని భోదిస్తుందని మనం తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయం.ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతంఇదేహితాన్ని మానవాళికి అందిస్తుంది. మహమ్మద్ ప్రవక్తలా ఇల్లాహఇల్లాల్ల అనే సూత్రంప్రకారం మానవులను కష్టాలనుండి కాపాడేందుకు ఈమాసం సృష్టించినట్లు చరిత్రచెబుతుందని అబ్దుల్ కలాం స్కూల్ కరస్పాండెంట్ సాదత్, ఒకానొక సందర్భంలో అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ విశిష్టతను ఆయన ఈవిధంగా విశ్లేషించారు. రంజాన్ పండుగను ముస్లింలు చాంద్రమాన కాలంలో అనుసరిస్తారు .చాంద్రమానాన్ని అనుసరించి ఇస్లామియా కేలండర్ ప్రకారం తొమ్మిదవ నెలరంజాన్ నెల దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధాన కారణం దివ్య ఖురాన్ గ్రంథం ఈమాసంలో ఆవిర్భవించటమే.ఇందుకు కారణం. క్రమశిక్షణ,దాతృత్వం, ధార్మిక చింతన కలయిక రంజాన్.ఖురాన్ ప్రకారంరంజాన్‌నెలలో ముస్లింలు విధిగాఆచరించవలసిననియమాలు, మూడుఉన్నాయి. అందులోఒటి ఉపవాసదీక్షఈఉపవాసదీక్షను ఫార్సీ భాషలో రోజా అని అంటారు. రంజాన్ మాసంలో సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు ఆహారం కనీసం ఉమ్మి కూడా మింగకుండా కఠోర ఉపవాసదీక్ష చేయాలి. వయస్సులో తారతమ్యం లేకుండా!చిన్న,పె ద్ద,తేడా లేకుండా ముసలివారు సైతం ఉపవాసదీక్షచేస్తారు. ఈఉపవాసదీక్షతో బలహీనతలను, వ్యసనాన్ని జయించవచ్చని ఇస్లామ్ మత గురువులు చెబుతారు ఇది నమ్మకమైనగా ఆచరిస్తారు. ఉపవాస దీక్షవల్ల జీర్ణశక్తిపెరిగి ఆరోగ్యంగా వుంటారనిశాస్త్రం చెబుతుంది. ఉపవాస దీక్షలు రోజా సహరితోప్రారంభమై ఇఫ్తార్ ముగుస్తుంది. ఇక రెండవది జకాత్,జకాత్ రంజాన్ నెలలోమరొక విశేషం.అత్యధికదానధర్మంచేయటం సంపాదన పరులు, సంపన్నులు, రంజాన్ నెలలో జకాత్ ఆచరించాలని,ఖురాన్ గ్రంథం చెబుతుంది. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జకాత్ అని అంటారు.దీనిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొన్నారు.దీని ప్రకారం ప్రతీ ధనికుడు సంవత్సరంలో మిగిలిన తనసంపదనుండి కొంత ధన,వస్తు, రూపేణా నిరుపేదలకు దానంగా ఇస్తారు.

పేదలు కూడా అందరితోపాటు పండుగ సంతోషంగా జరుపుకోడానికి ఈ జకాత్ ఉపయోగపడుతుందని ఖురాన్ గ్రంథం చెబుతుంది. మిగిలింది మూడవది, ఫిత్రా రంజాన్ నెలలో జకాత్ తో పాటు ఫిత్రా దానానికి ఏంతో ప్రాముఖ్యత ఉంది. మూడు పూటల తిండి లేనటువంటివారికి, నిండాబట్టలు లేకుండాఉన్న అభాగ్య పేద వారికి పండుగ సందర్భంగా దానం చేయాలని ఇస్లాం దీన్ (ధర్మం) చెబుతుంది.ఉపవాసదీక్ష విజయవంతంగా ముగిసినందుకు దేవుని పట్ల కృతజ్ఞతతో ఈఫిత్రా దానం విధిగా అందజేస్తారు. ఈ ఫిత్రా దానం ఒక కేజీ 950 గ్రాములు గోధుమలు కానీ,దానికి సమానమైన ఇతర ఆహార ధాన్యంలు కానీ,దానికి సమానమైన ధనాన్ని కానీ పంచి పెట్టాలి. ఈదానంకుటుంబవుులో సభ్యులందరి తరుపున పేదలకు అంద జేయాలి. దైవప్రవక్త ఫిత్రాదానం విధిగా నిర్ణయించడానికి కారణం ఉపవాస దీక్ష సమయంలో హృదయంలో కలిగిన చెడు ఆలోచనలు, నోటి నుంచి వెలువడిన అసత్యములు,పనికిమాలిన మాటలు,పొరపాట్లు జరుగుతూ ఉంటాయి. అలాంటి అనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానంవల్ల క్షమించబడ తాయని మహమ్మద్ ప్రవక్త తెలిపారు.అదేవిధంగా ఈ మాసంలో రోజుకుఐదు పర్యాయాలు(దేవుణ్ణి స్మరించడం) నమాజు తోపాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.ఈనెలలో చనిపోయినవారునేరుగా స్వర్గానికి చేరుతారని,నరకపుద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకం.ఎంతో నియమాలు పాటిస్తూ నిష్ఠలతో వరరామచంద్రాపురం, కూనవరం చింతూరు, మండలాల్లోఅద్భుతంగా ఈ రంజాన్ పండుగ భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం విశేషం.

తండ్రి మరణ వార్త విని పుట్టెడు దుఃఖంతో పరీక్ష రాసిన గిరిజన విద్యార్థి

రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్: మండల ంలోని తంటికొండ గ్రామానికి చెందిన పరిశిక చరణ్(15) తండ్రి మరణ వార్త విని పుట్టెడు దుఃఖంతో ఎస్ఎస్సి పరీక్ష రాసిన సంఘటన ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి లో జరిగింది. చరణ్ మంగళ వారంతంటికొండ గ్రామం నుండి పరీక్ష రాయడానికి సిద్ధమ వుతున్న తరుణంలోతండ్రి బాలరాజు మృతి చెందాడని వార్త తెలియడంతో దుఃఖం దిగమింగుకొని రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నేచురల్ సైన్స్ పరీక్ష రాయడం జరిగింది.

గామన్ బ్రిడ్జి దెబ్బ తినడానికి కారణం వైసీపీ ప్రభుత్వమే..

-కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు విమర్శ

కొవ్వూరు,మేజర్‌న్యూస్ : కొవ్వూరులో గామన్ బ్రిడ్జిపిల్లర్ కృంగిపోవడంతో కొవ్వూరు టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి పార్టీ కార్యకర్తలుమంగళవారం వంతెనను పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో మాట్లాడి పరిణామాలు గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగాకూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బ్రిడ్జి దెబ్బ తినడానికి కారణం వైసీపీ ప్రభుత్వం అని విమర్శించారు.గత కొన్ని సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వంతెన పక్కనే ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసి గోదావరి నదిలో డ్రింజింగ్ చేస్తున్న తరుణంలో ఇలాంటి పరిణామాలు ఎదురయ్యే అన్నారు. ప్రతిపక్షాలు తెలిపిన వినకుండా ఇసుక మాఫియా యదేచ్ఛగా అధిక లోడుతో బ్రిడ్జిపై వెళ్లడం వలన బ్రిడ్జి దెబ్బతిందనిఅన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేసిన తప్పులను వెలికి తీసి దీనికి కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డ్రగ్జింగులు ఆపి ప్రభుత్వ ఆస్తులకు నష్టాన్ని కలిగించరాదని ఆయన డిమాండ్ చేశారు.జనసేన జిల్లా కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు వంతెన పరిస్థితి చూస్తుంటే దీనికి ప్రధాన కారణం వైసిపి అడ్డగోలుగా ఇసుక మాఫియా చేసిన అడ్డగోలు తవ్వకాల వలనే వంతెన దెబ్బ తినడానికి కారణం అయిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన,టిడిపి,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : మంగళవారం ఉదయం స్థానిక సుందరయ్య భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సమావేశం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినా నేటికీ రజకులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చాలా వెనకబడి ఉన్నారని, ఏ ప్రభుత్వాలు వచ్చినా రజకుల అభివృద్ధి లేదని అన్నారు. వృత్తి నిర్వహణలో యంత్రాలు ప్రవేశించినందువలన ఉపాధికి గండి పడే అవకాశం ఉందని అన్నారు. రజక వృత్తిదారులకు స్టీమ్ ఐరన్ ఇస్త్రీ చేసేందుకు 250 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని, అర్బన్ కేంద్రాల్లో మోడ్రన్ ధోబి గార్డ్స్ ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ సంస్థలు. దేవస్థానాల్లో ఉన్న రజక వృత్తి ఉపాధిని రజక కుటుంబాల్లో ఉన్న యువతి యువకులకు అవకాశం కల్పించాలని రాజు డిమాండ్ చేశారు. రజక వృత్తి చెరువులు కుంటల స్థలాలు పైన రజకులకే పూర్తి హక్కు కల్పించాలని, 50 సంవత్సరాల పూర్తయిన రజకులకు వృద్ధాప్య పెన్షన్ లు ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశంలో కొజ్జవరపు మాణిక్యం,కె.త్రిమూర్తులు, వి.రాజు, ఎస్.రాజేష్,సిహెచ్. శ్రీను, గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పుష్కలంగా ఆదాయం

కాకినాడ,మేజర్‌న్యూస్ : దేవాదాయశాఖకు చెందిన సర్పవరంలోని శ్రీ భావన్నారాయణస్వామివారి హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు.మాఘమాసం నెలరోజులు ఆదాయం హుండీల ద్వారా 5 లక్షల 63 వేల 490 రూపాయలు వచ్చింది. పర్యవేక్షకునిగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్ హాజరయ్యారు. ఈవో జొన్నాడ భీమశంకర్ రావు సమక్షంలో భక్తులు హుండీలు లెక్కించారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న వేళ రాజకీయ నాయకులైన వైసిపికి చెందిన ట్రస్టుబోర్డు సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు కావడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దేవాదాయశాఖ అధికారులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి వైసిపి నాయకులను అనుమతించారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే హుండీ ఆదాయం గత ఏడాది కంటే ఈసారి పెరిగిందని ఈవో తెలిపారు.

అభివృద్ధి మంత్రం సి.పి.ఎం.పార్టీకే సాధ్యం

-సి.పి.ఎం.పార్టీ నాయకులు



వి.ఆర్.పురం, మేజర్‌న్యూస్ : అభివృద్ధి మంత్రం సి.పి.ఎం. పార్టీకే సాధ్యమని సి.పి.ఎం. పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు స్పష్టం చేశారు. మంగళవారం వర రామ చంద్రాపురం మండల పరిధిలోని వీరసాపనకు ంటగ్రామంలో అధికార పార్టీనుండి సి.పి.ఎం, పార్టీలోకి భారీగా వలసలు జరిగాయి.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు,మాట్లాడుతూ అభివృద్ధి మంత్రం సి.పి.ఎం.పార్టీకి తెలుసన్నారు.ప్రభుత్వంపై,అధికారులపై పోరాడి ఏదైనా సాధించుకుంటామని ఆయన తెలిపారు.

సుమారు 55 మంది కారం సీతయ్య,కారం కన్నయ్య,కారం సో మయ్య,మోసంనారాయణ, కుర్సంముత్తయ్య, ఆధ్వర్యంలో సి.పి.ఎం, పార్టీలో చేరారని ఆయన వివరించారు. వారందరికీ సి.పి.ఎం.పార్టీ జిల్లా నాయకులు, పూనెం సత్యనారాయణ, కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.వారిని ఉద్దేశించి పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ,శత్రువులను ఎదుర్కొనేశక్తి, పోరాడేపటిమ, ఉన్న ప్రతీ ఒక్కరూ, (కమ్యూనిస్టు) సి.పి.ఎం.పార్టీకి ఆకర్షితులు అవుతారని,అదే సి.పి.ఎం.పార్టీ ఉన్న అదనపు బలమని ఆయన అన్నారు.

ఈ చేరికలు కార్యక్రమంలో సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు పంకు సత్తిబాబు, వడ్లది రమేష్, చీరపు తాత బాబు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వివిధ రకాల అనుమతులు కొరకు 161 దరఖాస్తులు

కాకినాడ, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు ఎన్నికలకు సంబంధించి వివిధ రకాల అనుమతులు కొరకు 161 దరఖాస్తులు రాగా అందులో 95 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని 23 దరఖాస్తులు తిరస్కరించగా, 24 ప్రోగ్రెస్ లో ఉన్నాయని, మరో 19 ధరకాస్తులు పరిశీలనలో ఉన్నాయని కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మంగళవారం తెలిపారు. జిల్లాలో రూ.56.95 లక్షల విలువైన ఐటమ్స్ ను సీజ్ చేయడం జరిగిందని అందులో రూ.33 వేల క్యాష్, రూ.44.16 లక్షల విలువైన లిక్కర్, ఇతర ఐటమ్స్ రూ.5.95 లక్షల విలువైన వస్తువులను సీజ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందులో పోలీస్ శాఖ ద్వారా రూ.5.95 లక్షలు, స్టేట్ గూడ్స్ అండ్ సర్విస్ టాక్స్/కమర్షియల్ టాక్స్ ద్వారా రూ.10.41 లక్షలు, ఇతర సంస్థల ద్వారా రూ.40.89 లక్షలు విలువైన వస్తువులు సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పబ్లిక్ ఆస్తుల వద్ద రాజకీయ ప్రకటనలకు సంబందించిన ఫొటోలతో కూడిన పోస్టర్లు, బ్యానెర్లు, హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 31,664 తొలగించడం జరిగిందని, అదేవిధంగా ప్రైవేట్ ప్రదేశాలలో ఉన్న వాల్ రైటింగ్లు, పోస్టర్లు, బ్యానెర్లు, హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 10,909 తొలగించడం జరిగిందన్నారు. జిల్లాలో సి-విజిల్ యాప్ ద్వారా 140 ఫిర్యాదులు అందాయని, వివిధ కరణాల చేత సక్రమంగా లేకపోవడంతో 85 ఫిర్యాదులు డ్రాప్ చేయడం జరిగిందని, అందులో 41 ఫిర్యాదులు డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని వచ్చాయని వాటిని డ్రాప్ చేయడం జరిగిందని, మిగిలిన 55 ఫిర్యాదులు ఆర్వోలు పరిష్కరించడం జరిగిందని, అందులో 52 ఫిర్యాదులు వంద నిమిషాల లోపల పరిష్కరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గడిచిన 24 గంటలలో జిల్లాలో ఎక్సైజ్, ఎస్.ఈ.బి శాఖల ద్వారా 16 ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 357.7 లీటర్ల అక్రమ మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందని, 16 కేసులు బుక్ చేసి 13 మందిని అరెస్టు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. జిల్లాలో 324 ఆయుధాలకు పర్మిషన్లు ఉండగా అందులో 265 ఆయుధాలు డిపాజిట్ చేశారని, 59 ఎస్సెన్షియల్ సర్వీసులకు మినహాయింపు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 23 ఎఫ్ఎస్‌టి టీములు పనిచేస్తున్నాయని, మూడు అంతర రాష్ట్ర చెక్ పోస్టులు, 5 అంతర జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు.

వైసీపీని ఇంటికి సాగనంపండి

-పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీని ఇంటికి సాగనంప చేయడం లక్ష్యం తో కూటమి పార్టీలు ముందుకెళుతున్నట్టు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, జనసేన నియోజక వర్గ ఇంచార్జి తుమ్మల రామస్వామి (బాబు), బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ విత్తనాల వెంకట రమణలు అన్నారు. సామర్లకోట మండలం జి కొత్తూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తెదేపా కూటమి నాయకులైన ఎమ్మెల్యే రాజప్ప, జెనసేన ఇంచార్జి తుమ్మల బాబు, బీజేపీ కన్వీనర్ వెంకట రమణ లు ప్రచార వాహనం పై ఆశీనులై రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని గ్రామస్థులను కోరారు. తెదేపా మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రచారంలో ప్రజలు హారత్తులిచ్చి నాయకులను సాధారంగా ఆహ్వానించారు. ఈ ప్రచారంలో నాయకులు పాలకుర్తి శ్రీనుబాబు, సర్వేశ్వర రావు, గోలి తమ్మిరాజు, జానా వెంకట రావు, గుమ్మళ్ళ రామకృష్ణ, కంచుమర్తి రాజన్న, కుర్రా రాజు, అడ్డాల వెంకన్న బాబు, కృష్ణరావు, దొరబాబు, పలువురు తెదేపా, జెనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 1 నుండి 4 రైళ్ళు పూర్తి రద్దు

- 8 రైళ్ళు పాక్షిక రద్దు

సామర్లకోట, మేజర్ న్యూస్ : విజయవాడ డివిజన్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఏప్రిల్ ఒకటో తేదీ నుండి 28వ తేదీ వరకు విశాఖపట్నం - మచిలీపట్నం మధ్య రాకపోకలు సాగించే, గుంటూరు - విశాఖపట్నం మధ్య రాకపోకలు సాగించే నాలుగు రైళ్ళ రాకపోకలు పూర్తిగా రద్దు చేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు ప్రకటించారు. అలాగే మరో ఎనిమిది రైళ్లను రామవరప్పాడు - విజయవాడ మధ్య రాకపోకలు పాక్షికంగా రద్దుచేసి నడుపనున్నట్లు వివరించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మందర్ ఉపకార్ ఒక ప్రకటన విడుదల చేశారు. మచిలీపట్నం విశాఖపట్నం మధ్య నడిచే రెండు వైపులా రైళ్ళను ఏప్రిల్ ఒకటి నుండి 28వ తేదీ వరకు పూర్తిగా రద్దు చేశారు. విశాఖపట్నం గుంటూరు మధ్య నడిచే రెండు రైళ్లను కూడా ఏప్రిల్ ఒకటి నుండి 28వ తేదీ వరకు రద్దు చేశారు. పాక్షికంగా రద్దు చేసిన వాటిలో మచిలీపట్నం - విజయవాడ , విజయవాడ - మచిలీపట్నం, నర్సాపూర్ - విజయవాడ, విజయవాడ - నర్సాపూర్, విజయవాడ - భీమవరం జంక్షన్ మీదుగా నడిచే 8 ఎనిమిది రైళ్ళను పాక్షికంగా రద్దు చేశారని తెలిపారు. అలాగే మరో 11 రైళ్లను ఎర్నాకులం - పాట్నా, భావనగర్ - కాకినాడ పోర్ట్, బెంగళూరు - గౌహతి, ఛత్రపతి శివాజీ భువనేశ్వర్, ధన్బాద్ అల్యూజ, టాటా యశ్వంతపూర్, జెసిద్ తాంబరం, హాటియా ఎర్నాకులం జంక్షన్ ఎక్స్ప్రెస్ రైలు ఏలూరు తాడేపల్లిగూడెం మీదుగా దారి మళ్ళీస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

ఫోక్సో కేసులో ముద్దాయికి పదేళ్లు జైలు శిక్ష

-సీఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ఫోక్సో కేసులో మారేడుబాక గ్రామానికి చెందిన చిట్టాజీ లోవరాజు కి10 ఏళ్లు జైలు సెక్స్ విధించినట్లు రాజవొమ్మంగిసర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు తెలిపారు. రాజవొమ్మంగి మండలం, మారేడుబాక గ్రామానికి చెందిన ముద్దాయి చిట్టోజి లోవరాజు అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక పై ఇంట్లో ఒంటరిగా వున్న సమయములో అత్యాచార యత్నానికి ప్రయత్నించి ,ఆమె ప్రతిఘటించడం తో కత్తితో దాడి చేసి పరారయ్యాడు . ఈ విషయం ముద్దాయి బారి నుండి తప్పించుకున్న మైనర్ బాలిక జడ్డంగి పోలీస్ స్టేషన్ లో2018ఆగష్టు 3న రిపోర్ట్ ఇవ్వగా అప్పటి ఎస్ ఐ గోపి నరేంద్ర ప్రసాద్ జడ్డంగి పి ఎస్ నందు కేసు గా నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేసిన అనంతరం కోర్టు నందు ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది.అనంతరం జరిగిన విచారణ నందు జిల్లా పోక్సో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరపున బలమైన వాదనలు వినిపించగా, పోక్సో స్పెషల్ కోర్ట్ జడ్జి శవల్. వెంకటేశ్వర రావు , కేసు విచారణ అనంతరం, నిందితుతుడు అయినచిట్టోజి లోవరాజు కు పోక్సో యాక్ట్ ప్రకారం 10 ఇయర్స్ కఠిన జైలు విదించబడింది.ఈ కేసు దర్యాప్తు లో నిందుతునికి శిక్ష పడడంలో ప్రాసిక్యూషన్ తరపున వాధించిన పోక్సో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యుటర్ పితాని శ్రీనివాసరావుని ఈ కేసు ట్రైల్ ప్రాసెస్ ను ఎప్పటికప్పుడు మానిటర్ చేసిన రాజవొమ్మంగి సిఐ సన్యాసి నాయుడు, జడ్డంగి ఎస్ఐ టి .రఘునాధరావు పోక్స్‌కోర్టు హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినట్లు సీఐ సన్యాసినాయుడు తెలిపారు.

ప్రజా సంక్షేమమే వైయస్సార్సీపీ లక్ష్యం

- అభివృద్ధి ధ్యేయంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారు

- పిఠాపురం వైఎస్ఆర్సిపి అభ్యర్థి వంగా గీత

- ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం, మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే వైఎస్ఆర్సిపి లక్ష్యం అని, సంక్షేమం అభివృద్ధి దేంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని, ఎన్నికల్లో విజయం తమదేనని పిఠాపురం వైఎస్ఆర్సిపి అభ్యర్థి వంగా గీత విశ్వనాథ్ అన్నారు. అదే కదా జగ్గయ్య చెరువు కాలనీలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఎన్నికల్లో తమకు మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా వంగా గీత మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల సమీపిస్తున్న వేళ అనేకమంది కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా రానున్న ఎన్నికల్లో విజయం తమదేనని అన్నారు. 2009లో తాను పిఠాపురం ఎమ్మెల్యేగా పని చేసినప్పటి నుంచి పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికై పనిచేశానని, 2019లో ఎంపీ అయిన తర్వాత పిఠాపురంలో పరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలను పొందానని తెలిపారు. పిఠాపురం నియోజవర్గ ఇంటి ఆడపడుచుగా నన్ను భావించి ఆదరించి ఆశీర్వదిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా... విజయం వైఎస్ఆర్సిపి దేనని సీఎం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని, తాను పిఠాపురం ఎమ్మెల్యేగా ప్రమాణం స్వీకారం చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగ్గయ్య చెరువు కాలనీలో అనేక రోడ్లు నిర్మించడం జరిగిందని, ప్రజా సమస్యలను పరిష్కరించామని, సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వంగా గీత అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గండేపల్లి రామారావు, పిఠాపురం పట్టణ పార్టీ అధ్యక్షులు బొజ్జ దొరబాబు, రావుల మాధవరావు, కొత్తేమ్ దత్తుడు, అర్బన్ బ్యాంకు చైర్మన్ బాలిపల్లి రాంబాబు, వైఎస్ఆర్సిపి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నల్లమిల్లి పవన్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్లు పశ్చిమల్ల జ్యోతి అప్పలరాజు, కొత్తపల్లి పద్మ బుజ్జి, కోప్పన శివనాథ్, జగ్గయ్య చెరువు కాలనీ కౌన్సిలర్లు బండి ఉమామహేశ్వరి రవి, చింతాడ నేలవేణి, వైఎస్ఆర్సిపి జగ్గయ్య చెరువు నాయకులు బండి సత్యనారాయణ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మద్దిపాటిని ఆశీర్వాదించిన భువనేశ్వరి

- కొయ్యలగూడెం వెళుతూ గోపాలపురం నేతల పలుకరింపు

గోపాలపురం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి గోపాలురం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట రాజును మంళవారం గోపాలపురం లో ఆశీర్వాదించారు. వెంకటరాజు అత్యధిక మెజార్టీతో గెలుపొందు తారని ఆశీర్వచనాలుపలికారు.రాజమహేంద్రవరం నుంచి ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం యర్రంపేట ఒక కుటుంబ పరామర్శకు వెళుతూ గోపాలపురంపార్టీ కార్యాలయంలో కాన్వాయిని ఆపి మద్దిపాటితో సహనేతలతో మాట్లాడారు. శ్రేణులంతా కష్టపడి పనిచేయాలని..ఎవరూ అలక్ష్యంగా ఉండవద్దని సూచించారు. మద్దిపాటికి నేతలంతా సహకారం అందిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు.

వచ్చేది మన ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త, నాయకులు సైనికుల్లా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. యుద్ధ రంగంలో సైనికుడు ఎలా ఉంటాడో అదేవిధంగా శత్రు పన్నాగాలను ఎదిరించడానికి అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, వడ్లమూడి రమేష్, జ్యేష్ఠ శ్రీనివాసరావు, కొర్లపాటి రాము, ఆలపాటి రాంబాబు పాల్గొన్నారు.